

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జగనన్న భవన్‌లో ఘనంగా రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 8,ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని జేమ్స్ గార్డెన్స్‌లోని జగనన్న భవన్‌లో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంక్షేమం అంటే ఎలాగ ఉంటుందో చూపించినటువంటి మహానాయకుడు రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన చూపించినటువంటి బాటలోనే ఆయన తనయుడు మా ఆరాధ్య నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఇదే బాటలోనే కొనసాగుతున్నారన్నారు. జగన్ మోహన్‌రెడ్డికి మేము అండగా ఉంటామన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి మనమందరం అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూలస్థానేశ్వర దేవాలయం చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు దామవరపు రాజశేఖర్, ఎస్ఆర్ ఇంతియాజ్, గోగుల నాగరాజు, మైనార్టీ నాయకులు ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్కే హాజీ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేటినుండి శ్రీకలిగిరమ్మ తిరుణాళ్లు




కలిగిరి, జూలై 8, ప్రభాతవార్త; కలిగిరి గ్రామ దేవతయైన శ్రీ కలిగిరమ్మ తల్లి తిరుణాళ్లు ఆదివారంనుండి మొదలౌతున్నాయి.మొత్తం 5రోజులపాటు జరిగే ఈతిరుణాళ్లను ఒక్క కలిగిరి మండలంనుండేకాక ఇతరమండలాలనుండికూడా బక్తులు తరలి వస్తారు.కలిగిరికి విలవేల్పుగా విరాజిల్లుతున్న కలిగిరమ్మ తిరుణాళ్లకు ఎంతో విశిష్టత ఉంది.కలిగిరమ్మ పుట్టినిల్లు కలిగిరి పంచాయితీలోని పాపన ముసిలిపాళెంలోని పాపన కుటీబుకులు కాగా, కలిగిరమ్మ మెట్టినిల్లు జిర్రావారిపాళెంలోని జిర్రా వారి కుటుంబీకులు అని పెద్దలు చెబుతుంటారు.అందుకే ఈరెండు గ్రామాలకూ ఆతల్లిపుట్టినిల్లు మెట్టినిల్లు పేర్లుతోనే ఆయా గ్రామాలు విరాజిల్లుతున్నాయి.ఇక ఐదురోజులపాటు జరిగే తిరుణాళ్లల్లోకూడ మరో ప్రత్యేకథసంతరించుకుంది. ఆదివారం మొదటిరోజు అమ్మవారి నిలుపుదలతో తిరుణాళ ప్రారంభమవగా రెండవరోజు సోమవారం అమ్మవారు పుట్టినిలైన పాపన ముసిలి పాలెంలో పుట్టినింటినుండి వేడుకలు జరుగుతాయి. సోమవారం పాపన ముసిలిపిలెంలో ప్రత్యేకపూజలు, అమ్మవారి గ్రామోత్సవం, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామమంతా పండుగవాతావరణంలో జరుపుకుంటారు.అనంతరం తెల్లవారి అమ్మవారిని వీరతాళ్లు ముందురాగా ఊరేగింపుగా గ్రామంతాకలసి కలిగిరిలోని అమ్మవారి ఆలయంలో చేర్చి వెళ్లిపోతారు. ఇక మంగళవారం మూడవ రోజు అత్తగారి ఇలైన జిర్రావారిపాళెంకు మెట్టినిల్లైన జిర్రావారి కుటిబీకులు, గ్రామస్తులు అమ్మవారిని తీసుకెళ్తారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేకపూజలు, అమ్మవారిగ్రాముత్సోహం, అన్నదానాలు, సంస్కృతిక కార్యక్రమాలతో గ్రామస్తులు తిణాలుల జరుపుకుంటారు. మరుసటిరోజు అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్దలతో మరలో కలిగిరిలోని ఆలయానికి చేరుస్తారు. ఆరోజు కలిగిరిలో వేడుకలు, అన్నదానాలు, అమ్మవారి గ్రాముత్సోహం కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక చివరి రోజైన గురువారం అమ్మవారికి ప్రత్యేకపూజలు,పొంగళ్లుపెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. మద్యాహ్నం 4గంటలనుండి బండ్లుతిరిగే కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఇక్కడకూడా పుట్టినిల్లునుండి మొదటి బండురాగా, మెటిటనిల్లునుండి రెండవబండి ప్రదక్షణఅనంతరం మిగిలిన్న బండ్లు వాహనాలు ప్రదక్షనకు అనుమతిస్తారు.ఇక చివరి ఘట్టం సుడిమాను తిరుగుట ఆపదలో ఉన్నవారు. వ్యాపారాల్లో ఇబ్బందులు పడ్డవారు,అమ్మవారికిమొక్కుబడులు ఉన్నవారు తమ మ్రొక్కులను అమ్మవారికి తీర్చుకునే క్రమంలో తమమ్రొక్కులను తీర్చుకొనుటకు సుడిమాను కార్యక్రమం చేస్తారు.ఈకార్యక్రమం చూసేందుకు భక్తులు వేలసంఖ్యలో తరలివస్తారు. దీనితో ఆలయ పెద్దలు, పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటుచేసి తిరుణాల్లు అత్యంత వైభవంగా పూర్తిచేస్తారు.

## నారాయణలో అరుదైన శస్త్రచికిత్స

**నెల్లూరు, జూలై 8,ప్రభాతవార్త** నారాయణ హాస్పిటల్లో ప్రాణాపాయ స్థితిలో తీసుకువచ్చిన రోగికి అరుదైన శస్త్ర చికిత్స చేసి కాపాడినట్లు నారాయణ మెడికల్ సూపర్ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. చింతారెడ్డిపాలెంలో ఉన్న నారాయణ హాస్పిటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరసింహ అనే బాలుడికి గుడ్డ ముక్కల వెంట్రుకలు అలవాటుగా తిని ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్‌కి తీసుకువచ్చారని అన్నారు. బాలుని పరీక్షించిన వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్స చేసి ఆ బాలుడు ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నారాయణ ఆసుపత్రి జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ వి.మహీధర్‌రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ జీవీ ప్రకాష్, అసోసియేట్ ప్రొఫెసర్ వెంకట హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెడుతున్న ఆదాల

**నెల్లూరు, జూలై 8,ప్రభాతవార్త** కనిపర్తిపాడు సమీపంలో టోల్గేట్ నిర్మాణానికి పనులు చేపడుతున్న ఆ టోల్‌గేట్ నిలిపివేయడం జరిగిందని, ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రజలను మభ్యపెడుతున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం కనిపర్తిపాడు జంక్షన్ వద్ద టోల్‌గేట్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కాటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నిర్మాణాన్ని నిలిపివేయాలని 2015 నుంచి పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఇక్కడ టోల్‌గేట్ నిర్మాణం చేస్తే నగర్ కార్పొరేషన్ పరిదిలో దీని వలన నగరంలోకి భారీ వాహనాలు ప్రవేశించి యాక్సిడెంట్‌లు జోరుగా జరిగే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. 2017లో టోల్‌ప్లాజా నిర్మాణాన్ని ఇక్కడే కట్టాలని ఆలోచించినప్పుడు అన్ని రాజకీయ పార్టీలను అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటం చేసి అందరూ సహాయ సహకారాలతో టోల్‌గేట్‌ను అడ్డుకోవడం జరిగిందన్నారు. మే నెలలో టోల్‌గేట్‌ను అపివేశానని ప్రగల్భాలు పలుకుతున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి జూన్ 21వ తేదీన లోట్‌గేట్ నిర్మాణ పనులకి వర్క్ ఆర్డర్ ఎలా ఇస్తారని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. స్థానిక పార్లమెంటు సభ్యులుగా మీరు ఉండి టోల్‌గేట్ అగ్రిమెంట్ చేసి వర్కర్ ఇచ్చి పది రోజుల నుంచి పనులు జరుగుతుంటే మీకు సమాచారం లేకపోవడం సిగ్గుచేటని శ్రీధర్‌రెడ్డి అన్నారు. టోల్‌గేట్ అడ్డుకునేందుకు జిల్లా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, స్థానిక పార్లమెంటు సభ్యులు ఆంద్ర ప్రభాకర్ రెడ్డి సహా అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం చేసి ఈ టోల్‌ప్లాజాను అడ్డుకుంటామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ టోల్‌గేట్ నిర్మాణానికి ఒప్పుకోమని తీవ్రస్థాయిలో ఆయన హెచ్చరించారు.

## అంతర్జాతీయ స్థాయిలో ఆదాని విద్యార్థులు ప్రతిభ




**ముత్తుకూరు, జూలై8,ప్రభాతవార్త** అంతర్జాతీయ స్థాయిలో ఆదాని విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ సత్యనారాయణ అన్నారు.శనివారం ఆదాని స్కూల్లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఎగ్జామ్‌లో ప్రతిభ కనబరిచారన్నారు.ఇంటర్నేషనల్ మాథ్స్ ఒలంపియాడ్ ఐఎమ్ఒలో మూడవ తరగతికి చెందిన తీర్ధంకర్‌రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో రెండో ర్యాంక్ తో రజకపతకం సాధించగా నేషనల్‌సైన్స్ ఒలంపియాడ్ ఎన్ఎస్ఒలో ఒకటో తరగతి చెందిన అనన్య దేశ్‌ముక్ అంతర్జాతీయ స్థాయిలో రెండో ర్యాంకుతో కాంస్య పతకం సాధించారని తెలిపారు.మరో పదిమంది డిస్టెక్షన్‌లో లెవెల్స్‌లో గోల్డ్ మెడల్స్ ను ఇంకొక 24మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను సాధించడం జరిగిందన్నారు.దీనితో ఆదాని స్కూల్ ప్రఖ్యాతి పెరిగిందని అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థులకు మెడల్స్,పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో నడిచిన రవిచంద్ర కుటుంబ సభ్యులు



**కావలి, జులై 8 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు కావలి నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సతీమణి జ్యోతి, కుమార్తె డాక్టర్ బోని రిషిత కుటుంబ సభ్యులతో స్వాగతం పలికారు. నారా లోకేష్ పాదయాత్రలో రవిచంద్ర సతీమణి, కుమార్తెలు రాజకీయంగా తొలి అడుగు వేసి నడవడంతో కావలి నియోజకవర్గ రాజకీయాలలో తీవ్ర చర్చనీయాంశమైంది. కావలి నియోజకవర్గంలోని పైడేరు వద్ద వారు నారా లోకేష్‌కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఒక్కసారిగా నారా లోకేష్ జనప్రభంజనం మధ్య రవిచంద్ర కుటుంబ సభ్యుల్ని ఎంతో ఆప్యాయతగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు,యువపారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి, వ్యక్తి మృత్యువాత



**కొడవలూరు జూలై 8 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, కొత్తవంగల్లు గ్రామంలోని చీకిరేని గుంటకు చెందిన జానా పవన్ తండ్రి జానా రవి వయసు 20 సంవత్సరాలు, కులం ఎటీ, వృత్తిగా వరికోత మిషన్ ఆపరేటర్‌గా పని చేసుకుంటున్న వ్యక్తి, శుక్రవారం మధ్యహ్నం తన స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళారు అని, జానా పవన్ కనపడటం లేదని తండ్రి జానా రవి శనివారం కొడవలూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో కొడవలూరు ఎస్సై సుబ్బారావు ఆగ్రామస్థుల సహాయంతో జానా పవన్ మృతదేహాని వెళ్ళికి తీసారు. మృతదేహాని పోస్టుమార్ట్ నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పాతపాళెంలో నారా లోకేష్‌కు ఘనస్వాగతం





**బిట్రగుంట, జులై 8 ప్రభాతవార్త** టిడిపి యువనేత యువగళం పేరుతో చేపట్టిన నారా లోకేష్ పాదయాత్ర శనివారం రాత్రి బోగోలు మండలం పాతపాళెంకు చేరుకుంది. పాతపాళెంకు చేరుకోగానే కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నేతలు బీద గిరిధర్, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టిలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. దారిపొడవునా మత్స్యకారులకు నారా లోకేష్ అభివాదం చేస్తుండగా మత్స్యకారులు ఆయనపై పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. పలువురు సెల్ఫీలు తీసుకుంటూ పోటీ పడ్డారు. ఈ సందర్భంగా మార్గమధ్యంలో ఆయన మత్స్యకారులతో మాట్లాడారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. గతంలో చంద్రన్న ప్రభుత్వంలో మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట వేశారని గడిచిన నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో మత్స్యకారులకు చేసింది శూన్యమన్నారు. రానున్నది టిడిపి ప్రభుత్వమని తన పాదయాత్రలో దృష్టికి వచ్చిన సమస్యలన్ని పరిష్కరిస్తామన్నారు. మత్స్యకారులు వేట సమయంలో తమకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారు. పాతపాళెం నుంచి ఈ పాదయాత్ర తాటిచెట్లపాలెం, బంగారుపాళెం వరకు చేరుకొని బంగారుపాళెం శివారులో ఏర్పాటు చేసిన విడిదిలో ఆయన బస చేశారు. ఆదివారం బంగారుపాళెం నుండి జువ్వలదిన్నె మీదుగా ప్రారంభమై కావలి రూరల్ మండలంలో కొనసాగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

## సమిష్టిగా ఇళ్ళనిర్మాణంపై దృష్టిసారిద్దాం - ఎమ్మెల్యే

**ఆత్మకూరు, జులై 8ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో శనివారం నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపిడిఒలు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మకూఉ నియోజకవర్గంలో మంజూరైన గృహాలు వేగవంతంగా ప్రారంభించి పూర్తిచేసేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈనెలాఖరులోగా లేఅవుట్‌లో ఓ మోడల్‌హౌస్ నిర్మాణం చేపట్టి తమకు చూపితే అదే విధంగా మిగిలిన నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ పరిధిలో 1686 ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్ళను పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. గృహనిర్మాణ శాఖ అధికారులు కాంట్రాక్టర్లకు అవసరమైన మౌళిక వసతులు , నిర్మాణ వస్తువులు, ఇసుక, సిమెంటు, ఇనుము అన్ని సకాలంలో అందించి వారిని ప్రోత్సహించాలన్నారు. అన్ని మండలాల్లో సత్వరమే అధికారులు స్పందించి నియోజకవర్గంలో ఇళ్ళ నిర్మాణ పనులపై పురోగతి చూపాలన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , అధికారులు పాల్గొన్నారు.



## ఇన్‌చార్జ్ ఎంపిపిగా వేలూరు తిరుపతినాయుడు



**చేజర్ల, జులై8ప్రభాతవార్త:** చేజర్ల మండల ఇన్‌చార్జ్ ఎంపిపిగా మండల ఉపాధ్యక్షుడు వేలూరు తిరుపతినాయుడు శనివారం బాధ్యతలు స్వీకరించారు .ఇప్పటివరకు ఎంపిపిగా కొనసాగిన బాలిరెడ్డి రమాదేవి ఈనెల 4న ఎంపిపిగా తన పదవికి రాజీనామా చేయడంతో ఉపాధ్యక్షుడిని ఇన్‌చార్జ్ ఎంపిపిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ నుండి ఉత్తర్వులు అందడంతో ఈమేరకు శనివారం తిరుపతినాయుడు ఇన్‌చార్జ్ ఎంపిపిగా బాధ్యతలు స్వీకరించారు. ఎంపిటిసి ఎన్నికలు పూర్తయి ఎంపిపిల ఎన్నిక సమయంలో ఒసి జనరల్ సీట్ కావడంతో చేజర్ల వైసిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి సతీమణి బాలిరెడ్డి రమాదేవిల మధ్య పోటీ ఏర్పడింది. ఈనేపథ్యంలో అప్పటి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి బాలిరెడ్డి రమాదేవిని ఒకటిన్నర సంవత్సరం, మిగిలిన మూడున్నర సంవత్సరం తూమాటి విజయభాస్కర్‌రెడ్డిని ఎంపిపిగా నియమిస్తూ ఒప్పందం కుదిర్చారు. దీంతో రమాదేవికి కేటాయించిన సమయం పూర్తికావడంతో ఆమె రాజీనామా చేశారు. ఎంపిపి స్థానం ఖాళీగా ఉండడంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు తిరుపతినాయుడును ఇన్‌చార్జ్ ఎంపిపిగా నియమించారు. ఈనెల 13న ఎంపిపి ఎన్నిక జరగనుంది. తూమాటి విజభాస్కర్‌రెడ్డిని ఎంపిపిగా ఎంపిటిసి సభ్యులు ఎన్నుకుంటారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం



**పెంచలకోన(రాపూరు), జూలై08 ప్రభాతవార్త** ప్ర ముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యే కంగా అబిషేకం నిర్వ హించి, ప్రత్యేక పూజలు నిర్వహించా రు.అ నంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్ర త్యేకంగా అలంకరించి వేదపండితులు, వేద మంత్రా లు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యా ణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మోసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణమండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారినిదర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల సిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,ఇఒ జనార్ధన్ రెడ్డి, ఇతర అధికారులు వర్యవేక్షించారు.

## అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అబ్దుల్ అజీజ్

**నెల్లూరు, జూలై 8,ప్రభాతవార్త** టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ చెన్నైలోని అపోల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఇటీవల ఆయనకు కిడ్నీలకు సంబంధించి స్టంట్ వేసిన సంగతి తెలిసిందే. అయితే తదుపరి చికిత్సకు సంబంధించి ఆయన చెన్నైలో మీ అపోలో హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతున్నారు. అబ్దుల్ మజీజ్ వేగంగా కోలకొని ప్రజా జీవితంలో అడుగుపెట్టాలని పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

# అనుచిత వాఖ్యిలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నెల్లూరు, జులై 8 ప్రభాతవార్త-క్రైం** తమ పార్టీ అధినేతపై వైకాపా ప్రార్టీ శ్రేణులు అనుచిత వాఖ్యలు చేస్తూ ఆయన వ్యకి_గత విషయాలను ప్రస్తావించటం సరైన పద్దతి కాదని ఇలా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి శనివారం నగర డిఎస్పీ శ్రీనివాసులరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిప త్రం అందజేశారు. అనంతరం మనుక్రాంత్‌చెనా న్నరెడ్డి మాట్లాడుతు కేవలం వైకాపా ప్రార్టీ నాయకులు మాత్రమే కాదని ,స్వయానా ముఖ్యమంత్రి కూడా తమ అధినేత వ్యక్తిగత విషయాలపై, వారి కుటుంబ సభ్యులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటన్నారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి ఇతరుల వ్యక్తిగత విషయాలపై ముఖ్యమంత్రి చొరవచూపడం విచారకరమన్నారు. అలాగే మరికొంతమంది వైకాపా నాయకులు సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులను పెట్టి తమ అదినేత కుటుంబ సభ్యులకు ఏద్దేవా చేసేలా ప్రవరి_ంచటం తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు పార్టీలో కింది స్థాయి వారు తప్పు చేస్తే సరిదిద్దాల్సిన స్థానంలో ఉన్న ముఖ్యమంత్రే ఇతరుల వ్యక్తిగత విషయాల గురించి వారి కుటుంబ సభ్యుల గురించి భహిరంగంగా మాట్లాడటం మంచి పద్దతి కాదన్నారు. రాజకీయాలు , కుటుంబ వ్యవస్థలు వేరు వేరు అని హితవు పలికారు. రాష్ట్రంలో ఏన్నో సమస్యలతో ప్రజలు అల్లాడిపోతున్నారని, వాటిని గాలికి వదిలేని వ్యక్తిగత జీవితాలపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయటం సరైన పద్దకి కాదని వెంటనే ఇటువంటి పోస్టులు పెట్టిన వారిని కఠినంగా శిక్షించానలి కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్.ఆలియా,రాజు, తదితరులు పాల్గొన్నారు.



## పథకాల సృష్టికర్త దివంగత నేత వైఎస్సార్



**కోవూరు జూలై 8ప్రభాతవార్త :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అభివృద్ధి పథకాలను ఏర్పాటు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి దివంగత నేత వైఎస్సార్ అని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కోవూరులోనిమైదిలీ సెంటర్‌లో మైధిలీ సెంటర్‌లో శనివారం ఆయన అభిమాని సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ ప్రాం తంలో ఉన్న విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆ మహనీయుని 74వ జయంతి వేడుకలు సందర్భంగా పూలమాలు వేసి ఘన నివాళులర్పించి జయంతి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రతో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారించేలా చర్యలు తీసు కున్న ముఖ్యమంత్రి అయనే అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా పాలన చేపట్టిన సంవత్సర కాలంలోని 95శాతం హామీలను నేరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. చెప్పిన మాటాకు కట్టుబడి రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్న వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిన నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డే అన్నా రు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసిం హులురెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి , ఎస్సీ సెల్ నాయకులు చిరంజీవీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్, జుబేర్ బాషా, నాగరాజు, పి. మోహన్, వెంకటరమణారెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్, సాయియశ్వవత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## లోకేష్ పప్పు కాదు.. వైసీపీ నేతల తుప్పు వదలకొట్టే నేత



**కోవూరు, జూలై 8 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డితో సహా వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణకు దిగుతున్నారని, ఇది మంచి పద్దతి కాదని అన్నారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన పాద యాత్రలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిపై నిర్ధిష్టమైఔన ఆరోపణలు లోకేష్బఆబు చేశారని, అయితే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆ ఆరోపణలకు సమాధానం చెప్పలేక వ్యక్తిగత దూషణకు దిగడం దారుణమన్నారు. లోకేష్‌బాబు పప్పు కాదని, వైసీపీ నాయకుల తుప్పు వదలగొట్టే నేత అని తెలియజేశారు. లోకేష్‌బాబు సమర్థత ఏమిటో గతంలో ఆయన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా నిరూపించుకున్నారన్నారు. ఆ సమయంలో 25 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు వేయడంతో పాటు అన్ని గ్రామాలు అభివృద్ధి చేసి అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రానికి అవార్డు తెచ్చిన ఘనత లోకేష్‌బాబుదే అన్నారు. కోవూరు నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి చేశామని ఎమెనమ్మెల్యే చెబుతున్నారని, నిజానికి ఆ అభివృద్ధి అంతా తెలుగుదేశం పార్టీ హయాంలోనే అని స్పష్టం చేశారు. కేవలం ప్రసన్నకుమార్‌రెడ్డి, దివంగత శ్రీనివాసులురెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా ఉన్న సమయంలోనే కోవూరు నియోజకవర్గంలో ఊహించిన అభివృద్ధి జరిగిందన్నారు. హుందా రాజకీయాలకు పెట్టింది పేరు అయినా కోవూరు రాజకీయాలను కలుసితం చేసిన వ్యక్తి ప్రసన్నే అని అన్నారు. ఇప్పటికైనా ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యక్తిగత దూషణలు మాని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. టీడీపీ నేతలు రవికుమార్, సత్య నారాయణరెడ్డి, విజయ్, శివకుమార్, గోపాల్, ఉయ్యూరు వేణు, శ్రీహరి, రమణయ్య, యశ్వంత్, తదితరులు ఉన్నారు.

## ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డినే



**ఇనమడుగు(కోవూరు,) జూలై 8 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించారని, తెలుగుదేశం పార్టీకి ఇవే చివరి ఎన్నికలు అని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టినా అది చరిత్రే అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఒక్కొక్క ఇంటిలో ఎంతమేర ప్రభుత్వ పథకాలు అందాయో తెలుసుకునేందుకు వీలు పడిందన్నారు. ప్రస్తుతం జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్దిదారులు 11 రకాల ధృవీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి ఇంటి ముంగిటకే అందించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ కావాలన్నా, ప్రభుత్వ పథకాలు అందాలన్నా జన్మభూమి చేయి తడిపితేనే వచ్చేవన్నారు. దీంతో పాటు ప్రతి నెలా పింఛన్ కోసం గంటల తరబడి పంచాయతీ ప్రాంగణంలో వేచి ఉండాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ప్రస్తుత వైసీపీ పాలనలో వలంటీర్ వ్యవస్థ ద్వారా వేకువ జామునే లబ్దిదారుల ఇంటి తలుపు తట్టి పింఛన్ అందజేస్తున్నారన్నారు. అదేవిధంగా గతంలో మాదిరిగా కాకుండా అర్హత కలిగి ఉంటే పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతూనే ఉన్నాయన్నారు. గతంలో పాదయాత్ర చేసిన వారు ప్రజాసమస్యలు తెలుసుకునే వారన్నారు. అయితే ప్రస్తుతం పాదయాత్ర చేస్తున్న ఓ పప్పు సాయంత్రం 6 గంటలకు గుహలో నుంచి వచ్చి రాత్రి 11 గంటల వరకు పాదయాత్ర చేస్తున్నారని ఇదేమి పాదయాత్ర అని యద్దేవా చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డి.. పాదయాత్ర చేస్తున్న ఆ పప్పు విమర్శించడం మంచిది కాదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీడీవో శ్రీహరిలు ప్రసంగించారు. అనంతరం 11 రకాల ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంత్‌కుమార్‌రెడ్డి, వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఏపీఎం వెంకటస్వామి, వైసీపీ నేతలు నందగోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఊకోటి శ్రీను, శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి, అమర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పథకాల సృష్టికర్త దివంగత నేత వైఎస్సార్



**కోవూరు జూలై 8ప్రభాతవార్త :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అభివృద్ధి పథకాలను ఏర్పాటు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి దివంగత నేత వైఎస్సార్ అని ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని జాతీయ రహదారిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి శనివారం ఆ మహనీయుని 74వ జయంతి వేడుకలు సందర్భంగా పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా గుడిలో వైసీపీ యువ నాయకులు సాయి యశ్వంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం బెల్లంకొండ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జయంతి కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, శివాలయం చైర్మన్ సురేష్, నాగరాజు, చిరంజీవి, అంజన్‌రావు, వంశీ, భాస్కర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## గండిపాళెంలో వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు



**ఉదయగిరి జులై 8 ప్రభాతవార్త** ఉద యగిరి మండలం గండిపాళెం గ్రా మంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైస్ ఎంపిపి గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి మాజీ ఎంపిటిసి పాముల రమణ య్య ఆధ్వర్యంలో వైఎస్ 74 వ జ యంతి వేడుకలు ఘనంగా నిర్వ హిం చారు. గ్రామస్తులతో పాటు వైఎస్ అభిమానులు పాల్గొని చాకెలెట్లు పంచిపె ట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న గండిపాళెం సర్పంచ్ రాపల్లి భారతీ మాట్లాడుతు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉందని అన్నారు. ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి పరి పాలన అద్బుతమని కొనియా డారు. వైసిపి నాయకులు ఎస్‌కె రియాజ్, రజ్జా, బాషా, వెంకటేశ్వర్లు, పాముల రాజా తదితరులు పాల్గోన్నారు.

## శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి




**గంగవరం(కోవూరు,) జూలై 8 ప్రభాతవార్త** : ప్రభుత్వ పాఠశాలలో నూతన సాంకేతికమైన టెక్నాలజీని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నేపథ్యంలో వీటిపై ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని సర్వశిక్ష అభియాన్ ఏఎంవో సుధీర్‌బాబు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో 225 మంది ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యను ప్రవేశపెట్టడం కోసం ఆధునీకరమైన స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పీఎస్‌లను తరగతి గదిలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఉపాధ్యాయులు ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్స్ చెప్పిన అంశాలను ఆకళింపు చేసుకుని వాటిని తరగతి గదిలో అమలు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ దామరమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్‌జ సుధాకర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి ఎంఈవో దిలీప్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## రాపూరులో ఘనంగా వైఎస్ఆర్ జయంతీ వేడుకలు

**రాపూరు, జూలై 8ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో శనివారం స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయం ముందు వున్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డివిగ్రహానికి నాయకులు ముందుగా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కార్యలయం ఆవరణలోఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. రాష్ట్రంలోని ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలుఆందజేసిన ఘనత ఒక్క దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి చెల్లిందని నాయకులు తెలిపారు. ఆయన ఆశయాలను ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా నాలుగు సంవత్సరాలుగా రాష్టంలోని ప్రజలకు వివిదసంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది చేకూరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంచలకోని దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంధ్రా రెడ్డి, రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, వైస్ సర్పంచ్ బత్తిన పట్టాభి రామి రెడ్డి, మండల కోఆప్షన్ సయ్యద్, ఏఏయంసీ వైస్ ఛైర్మన్ జి. వెంకటేశ్వర్లు, మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, శశిరెడ్డి, డాక్టర్‌ఖాధర్ భాషా, సచివాలయం కన్వినర్ మాదమాల పిచ్చిరెడ్డి, పలు గ్రామాల నాయకులు, వైసిపి కార్యకర్తలు పాల్గోన్నారు.

## మహానేత జన్మదిన వేడుకలు



**తోడపల్లి గూడూరు, జూలై 8, ప్రభాతవార్త** మండలంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం తోటపల్లి గూడూరు మండలంలోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి, పొట్లపొడి గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని పొట్లపూడి సచివాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ వైకాపా నేత, మాజీ విజయడెయిరి ఛైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు తలమంచి సురేంద్రబాబు, తమ తమ సందేశాలలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, ఆరోగ్యశ్రీ, 104 జలయజ్ఞం ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, పొట్లపూడి సర్పంచ్‌చిల్లకూరు ప్రశూనమ్మ, మండల వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, గూడూరు విష్ణు మోహన్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, మాజీ జడ్పీటీసీ చిరంజీవి గౌడ్, పాకం ప్రవీణ్, రంగినేని కిరణ్, పొట్లపూడి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేటలో వైఎస్సార్ జన్మదిన వేడుకలు



**ఇందుకూరుపేట, జూలై 8, ప్రభాతవార్త** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరుపురాని మహానేత అని ఇందుకూరుపేట వైసీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన 74వ జయంతిని పురష్కరించుకుని మండలంలోని దేవిస్‌పేట కూడలిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## పెనుశిల లక్ష్మీనరసింహస్వామి అన్నదానానికి రూ.50వేల విరాళం




**పెంచలకోన(రాపూరు), జూలై08ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెను శిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య అన్న దా నానికి స్వామి వారి భక్తులు శనివారం రూ. 50 వేల విరాళం అందజేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన వసంత రావు, వారి ధర్మపత్తికర్పకవల్లి గార్లు ఈ విరాళాన్ని స్వామి వారి అన్నదాన నిమిత్తం రాజపోషకులుగా ఆందజేశారు. స్వామి వారి అన్నదానానికిరూ.50 వేలు అందజేసిన దాతలకు ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, స్వామి వారి ప్రత్యేక దర్శనాన్నిఏర్పాటు చేసి స్వామి వారి చిత్రపటాన్ని, స్వామి వారి ప్రసాదాలను ఆందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులతో పాటు ఆలయ ప్రధానార్చకుడు రామయ్య స్వామి తదితరులున్నారు.

## దాడి చేశారంటు పోలీసులకు ఫిర్యాదు

**సంగం జూలై 8 ప్రభాతవార్త** సంగం మండలంలోని ఓ చానల్ విలేఖర్‌పై వైసిపి కార్యకర్తలు ఇంటికి దాడి చేశారంటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైసిపి నాయకుడిపై కధనాలు ప్రచరించినందుకు ఆగ్రహించి తమ ఇంటిమీదకు వచ్చి దౌర్జన్యం చేశారంటు బాబు అనే ఓ ప్రముఖ చానల్ విలేఖర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన వెంటన టిడిపినాయకులు గుళ్ళపల్లి శ్రీనివాస్‌యాదవ్, బాణా శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత ప్రధానకార్యదర్శి దువ్వూరు దయాకర్‌గౌడ్ , మెట్టు విజయకృష్ణారెడ్డి, కాకు వెంకటేశ్వర్లుయాదవ్, నియోజకవర్గ మహిళా అద్యక్షురాలు నువ్వుల మంజుల, పలువురు టిడిపినాయకులు బాబు వెంట వున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు వైసిపి కార్యకర్తలు తలుపూరుపాడు గ్రామంలో ఉన్న విలేఖర్ ఇంటిపైకి వెళ్లి ఇలా దౌర్జన్యానికి దిగడం దారుణమని ఖండించారు. దీనిపై జిల్లా ఎస్పి చర్య తీసుకోవాలని వారు కోరారు.

## గతంలో మాకున్న ఆస్తి 16 వేల ఏకరాలు

### మాది జమీందారి కుటుంబం: ఎమ్మెల్యే ప్రసన్న



**బుచ్చి జులై 8 ప్రభాతవార్త** గతంలో మాకున్న ఆస్తి 16 వేల ఏకరాలు.... మాది జమీందారి కుటుంబం. చాలా వరకు సీలింగ్‌లో పోయింది.....కొంత పొలం పేదలకు ఇచ్చాం..... పేదలకు ఇచ్చిన భూములలో కాలనీలు కట్టుకొని మా అమ్మ పేరు పెట్టుకొని ఉన్నారు. ప్రస్తుతం నాఆస్తి ఏమిటో నీపక్కనే వున్న ఆనం రామానారాయణరెడ్డిని, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని అడిగి తెలుసుకో అని ఆయన హితవు పలికారు. వాస్తవాలు తెలయకుండా నారాలోకేష్ నేను 15 వందల కోట్లు అవినీతి చేశానని చెప్పడం అవివేకమని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఒక్కసారి మీ తాత కుప్పంలో మీనాన్నకు ఇచ్చిన ఆస్తి ఎంత, ఇప్పుడు నీకున్న ఆస్తి ఎంత అలాగే నీకు స్కిప్ట్ రాసి ఇచ్చివారి ఆస్తి గంతలో ఎంత ఇప్పుడు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెంలోని యువగళం కార్యక్రమంలో నారాలోకేష్ నేను 15 వందల కోట్లు అవినీతి చేశాడని ఆరోపించాడు. దానిపైన సిబిఐ ద్వారా విచారణ జరిపి వాస్తవమైతే బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్‌లో నన్ను ఉరితీయాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఆవేశంగా అన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలోని వాసవినగర్‌లో అమ్మవారి వసతి సముదాయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు నారాలోకేష్ మాడా లోకేష్ అని అభివర్ణించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇష్టానుసారంగా కోవూరు నియోజకర్గంలో వాళ్ళ నాయకులు వ్రాసి ఇచ్చిన దానిని చదివి నన్ను మా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఇష్టాను సారంగా తిట్టాడని ఆయన విమర్శించారు. నామీద సిబిఐ, హైకోర్టు సిట్టింగ్ జడ్జిపై విచారణ వేయాలని ఆయన కోరారు. 14 వ తేది ముఖ్యమంత్రిని కలుస్తున్నా ఆయనకు విషయం చెప్పి విచారణ కోరతానని అన్నారు. బుచ్చిలో ఏమి అభివృద్ధి జరగలేదనడం హాస్యస్పదంగా ఉంది. బుచ్చినగర పంచాయితీ చేసింది జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో, సెంట్రల్‌లైటింగ్ వేసింది వైసిపిహయాంలో త్వరలో 85 కోట్లతో మంచినీటి పైపులైన్ సంగం నుండి మంజూరు అయింది వైసిపి హయాంలో వాస్తవాలు తెలియకుండా మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. మాది జమీందారు కుటంబం 16 వేల ఏకరాలు మాకుండేవి కొంత సీలింగ్‌లో పోయింది. కొంత పేదలకు ఇచ్చాం వాస్తవాలు తెలుసుకోని మాట్లాడాలని అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు నన్ను విమర్శించినప్పుడు కూడా నాపైన విచారణ చేసుకోమని అందుకు తెలుగుదేశం నాయకులు కళావెంకట్రావ్, బుచ్చయ్యచౌదరి, బీదారవిచంద్ర, వెంకటేశ్వర్లురెడ్డి అంటే నాకెంతో గౌరవం వారిని నా ఇంటికి పంపిస్తే నా ఆస్తుల వివరాలు ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. నేను టూర్‌లకు వెళ్ళానని ఆరోపించారు. ఏ ఎయిర్‌పోర్టుకైన వెళ్లండి నా ఈసా కూడా ఇస్తా విచారించుకోండి అని అన్నారు. నారాలోకేష్‌లాగే నేను యుఎస్‌కి వెళ్లి అమ్మాయిలతో స్విమింగ్ పూల్‌లో కులకలేదని ఎద్దేవ చేశారు. నాకాడా 15 వందల కోట్లు ఉంటే జిల్లాలో టిడిపికి ఒక్క సీటు కూడా లేకుండా చేస్తానని అన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరిచలపతిరావు, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, నగర చైర్‌పర్సన్ మొర్ల సుప్రజ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, షకిలాబేగం, కలికి యానాదిరెడ్డి, కంఠా అనంతమ్మ, చీర్ల ప్రసాద్‌యాదవ్, శివకుమార్‌రెడ్డి, నాయకులు ఇన్నమూరి నరసింహరావు, మొర్ల మురళీ, మొర్ల భరత్ , కౌన్సిలర్ మొర్ల జయంతి, పఠాన్ నస్రీన్, పఠాన్ మహబూభాషా, కౌన్సిరల్ రహ్మత్, కోడూరు మదుసూదన్‌రెడ్డి, బట్టా ప్రవల్లిక, బట్టా విల్సన్, తెల్లాకుల ఆదినారాయణ, గుబ్బాసత్యం, పలువురు వైసిపినాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సైదాపురంలో గడగడపకు మన ప్రభుత్వం



**సైదాపురం జులై 8 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురం సచివాలయం-2 పరిధిలో 2 వరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార ్యక్ర మంలో భాగంగా వెంకటగిరి నియో జకర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళుతు ప్రభుత్వ సంక్షేమపథకాలను వివరిస్తు లబ్దిదారులకు బుక్‌లేట్‌ను అందించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొని వెంటనే పరిష్క రించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తహసిల్దారు శ్రీనివాసులు, ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు, మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్, గ్రామ సర్పంచ్ ఎందోటి శారదమ్మ, సొసైటీ అధ్యక్షులు శివకుమార్, ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్‌యాదవ్, మండలనాయకులు, అధికారులు పాల్గోన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి జులై 8 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని స్దానిక టిటిడి కల్యాణ మండపంలో రైతు దినోత్సవ వేడుకలను నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజ గోపాల్‌రెడ్డి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆయన దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈకార్యక్రమంలో ఆయన మా ట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు చేసిన మేలుతు రైతు బాంధవుడుగా ప్రజల గుండెలలో చిరస్దాయిగా నిలిచిపోయాడని తెలిపారు. ఆయన పుట్టిన రోజు రైతు దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌కూర్మనాద్ చేతుల మీదుగా 127 మంది రైతులకు పరిహార నగదు చెక్కును అందజేశారు. అనంతరం మా ర్కెటింగ్ వ్యవసాయశాఖలో అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మం డలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి, జిల్లా జెడిఎ సుధాకర్‌రాజు, ఇంచార్జి ఏడిఎ చెన్నారెడ్డి, గాజుల తాజుద్దీన్, అక్కి బాస్కర్‌రెడ్డి, వైసిపి యువనాయకులు మేకపాటి అవినవరెడ్డి, షర్‌ఫుద్దీన్, తదితరులు పాల్గోన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త డాక్టర్ వైఎస్ఆర్



**ఆత్మకూరు, జులై8ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలందరికీ ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాల సృషజ్టకర్త , మెట్టప్రాంత అభివృద్ధి ప్రధాత, జలయజ్ఞం ద్వారా ప్రాజెక్టల నిర్మాణంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం గా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ వద్ద గల మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేసి అభిమానులు పంచుకున్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన పాలనలో ఎన్నో నూతన మార్పులకు శ్రీకారం చుట్టి ప్రజలకు ఎంతో మేలు చేయడంతో చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. తాను అమెరికాలో విద్యాభ్యాసం చేసే సమయంలో 911అనే నెంబరుతో అంబులెన్స్ ఉండేదని, ఆసమయంలో మన దేశంలో కూడా ఇలాంటి వ్యవస్థ ఉంటే బాగుంటుందని భావించానని అనంతరం కొన్నాళ్ళు డాక్టర్ వైఎస్ఆర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 108వాహనాలను ప్రారంభించా రన్నారు. ఇలాంటి సరికొత్త ఆలోచనలతో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మెట్టప్రాంతాలను అభి వృద్ధి చేసేందుకు జలయజ్ఞం లో భాగంగా మూడు ప్రాజెక్టులను ఏర్పాటు చేశారన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్ మూడుసంవత్సరాల కాలం లో పూర్తవుతుందన్నారు. మెట్ట ప్రాంతాలకు నీరు అందించేందుకు ప్రా జెక్టలను వైఎస్ రాజశే ఖర్‌రెడ్డి ప్రారంభిస్తే ఆ యన తనయుడు జగ న్మో హన్‌రెడ్డి వాటిని తప్పక పూరిచేస్తార న్నారు . అనంతరం మున్సిపల్ పరిధిలో బస్సుల రాకపోకలను ఆయన ఆర్టీసి అధి కా రులతో కలసి ప్రారం భిం చారు. డాక్టర్ వైఎ స్ రాజశేఖర్‌రెడ్డి జ యం తి సందర్భంగా ఇలాంటి కార్యక్ర మా లను నర్వహిం చడం ఆనందంగా ఉంద న్నా రు. ఆత్మకూరు ఎంజి ఆర్ మున్సిపల్ మె మోరియల్ బస్‌స్టే షన్‌కు హైదరాబాద్, బెంగు ళూరు, విజయ వాడ తదితర ప్రాం తాలకు ఎసి బస్సుల సౌకర్యం కూడా ఏ ర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుం టు న్నట్లు వివరిం చారు. ఈకార్యక్రమంలో వై సిపి నాయకులు, కార్యకర్తలు, అభి మా నులు పాల్గొ న్నారు.

## జగనన్న సురక్ష పథకం అద్భుతమైనది



**సీతారామపురం జులై 8 ప్రభాతవార్త:** సీతారామపురం మండలంలోని మారం రెడ్డిపల్లి సచివాలయం పరిధిలో శనివారం జగనన్న సురక్షా కార్యక్రమాన్నిఎంపిడిఒ రంగసుబ్బరాయుడు ,తహసిల్దారు షాజీ యా బేగం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు అందుకుంటున్న లబ్ధిదా రులకు జగనన్న సురక్ష పత్రాలను మారంరె డ్డిపల్లి సర్పంచ్ గాజులపల్లి భారతీచంద్రరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం షాజాయా బేగం మాట్లాడుతు జగనన్న సురక్ష పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎవరికి ఎ సర్టిపికేటు అవసరమే వారు వాలింటరీద్వారా అప్లయ్ చేసుకోవాలని కోరారు.అనంతరం ఎంపిడిఒ రంగసుబ్బరాయుడుని స్దానిక నాయకుడు గాజులపల్లి చంద్రారెడ్డి శాలువలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో ఇఒపిఆర్డి బార్గవి,పంచాయితీ కార్యదర్శులు ఖాదర్‌భాషా, గోవర్ధన్‌రెడ్డిలు,వాలింటరీలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యం ఖర్చులకు కాకర్ల ట్రస్టు చేయూత



**సీతారామపురం జులై 8 ప్రభాతవార్త:** సీతారామపురం మండలంలోని అయ్యవారి పల్లి పంచాయితీ పూసల కాలనీకి చెందిన సుబ్బరాయుడు పక్షవాతం వల్ల కాలు చేయి పనిచేయడంలేదు వైద్యశాలకు వెళ్ళేలేని పరిస్దితి ఈ విషయం టిడిపినాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత కాకర్ల సురేష్‌కి తెలియజేయగా వెంటనే స్పందించి సీతారామపురం మండలం ట్రస్టు ప్రతినిధులు పదివేల రూపాయాలు నగదు పంచాయితీ మాజీ సర్పంచ్ పిన్నుబోయిన రమణయ్య చేతులు మీదుగా అందించారు.ఈకార్యక్రమంలో ట్రస్టు కోఆర్డినేటర్‌సుమన్,సభ్యులు తిరపతయ్య,బుజ్జి,కన్నా,తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయండి



**సీతారామపురం జులై 8 ప్రభాతవార్త:** సీతారామపురం మండలంలోని గుండుపల్లి హరిజనవాడలోగత 43 సంవత్సరాల క్రితం వేసిన స్తంబాలు ప్రస్తుతం అన్ని దెబ్బతిన పోయాయయని పంచాయితీ సర్పంచ్‌కి, కార్యదర్శికి తెలియచేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఉపసర్పంచ్ చిట్టిబాబు ఆద్వర్యంలో గ్రామస్తులందరు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీలు వ్రాసి ఎంపిడిఒకి వినతి పత్రం అందజేశారు.సీతారామపురం సబ్‌స్టేషన్‌కు సంబందించిన ట్రాన్స్ కో అధికారులు ఎవ్వరు లేకపోవడంతో ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు ఆ విషయం తాను పరిశీలిస్తానని అన్నారు.చిట్టిబాబు మాట్లాడుతు గత 43 సంవత్సరాలు క్రితం నేర్మించిన విద్యుత్ స్తంబాలు శిదిలావస్తుకు చేరుకున్నాయని ఈవిషయం అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. ఇకనైనా అధికారులు స ్పందించి హరిజనవాడలో నూతన స్తంబాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## ఆలయ భూములకు వేలం

**చేజర్ల,జులై8ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేజర్ల లో వేంచేసియున్న నీలకంఠేశ్వరస్వామి ఆలయ భూములకు ఎండోమెంట్ అధికారులు వేలం నిర్వహించారు. 22.33ఎకరాల విస్తీర్ణం కలిగిన భూమికి సంబంధించి వేలంలో 1.16లక్షల రూపాయలకు పాట పాడారు. 30.19ఎకరాలకు గాను 5.98ఎకరాల భూమిని వేలంలో ఏడాదికి 48,500రూపాయలకు వేలం దక్కించుకున్నారు. మిగిలిన భూమికి వారంరోజుల్లో తిరిగి వేలం పాట నిర్వహించనున్నామని సోమశిల టెంపుల్ ఇఒ కె.పెంచలవరప్రసాద్ పేర్కొన్నారు.

## రెండవరోజు అదేఆప్యాయత



**జలదంకి, జులై8, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ వై.కా.ప సమన్వయక్త మేకపాటి రాజగోపాలరెడ్డికి జలదంకి మండలం జమ్మలపాళెంలో ప్రజలనుంచి నీరాజనాలు అందాయి.మొదటిరోజు ఎంత ఆప్యాయంగ ఆదరించారో రెండవరోజుకూడా ప్రతి ఇంటిలో అయ్యా బాగున్నావ అంటు పలకరింపులతో ప్రేమాబిమానాలు కురిపించారు..గడప,గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగ శనివారం సాయంత్రం రాజగోపాల్‌రెడ్డి గ్రామానికి విచ్చేశారు.మండల పార్టీ నాయకులుకార్యకర్తలు,అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు.ముందుగ కె.యు రోడ్ సమీపంలో ఏర్పాటుచేసివున్న దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.అనంతరం రైతుజన బాంధవుడి జన్మదినాన్ని పురష్కరించుకొని అందరి జేజేలమద్య కేక్‌కట్‌చేశారు.జోహార్‌వై.ఎస్ రాజశేఖరరెడ్డి అన్ననినాదాలమద్య ముందుకుసాగి గడప,గడపకు శ్రీకారం చుట్టారు.ఎస్.సి కాలని,ముస్లిం కాలని, అరుందతీవాడ, మిక్స్‌డ్‌కాలనీలలో ప్రతిఇంటికి ఆయన తిరిగారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమాన్ని వివరిస్తు,పాదుపు మహిళలకు అందిస్తున్న చేయూత,రైతుబరోస,అమ్మవడి తదితర పదకాలను ఉదహరించారు.ఇంకను ఏమైనా సమస్యలు వున్నాయా,పెన్షన్ వస్తుంద,జగనన్న సురక్షా క్యాంపులలో అందజేస్తున్న దృవీకరణ పత్రాలను సద్వినియోగం చేసుకుంటున్నారా అని వాకబుచేశాడు.అందుకు ప్రజలనుంచి మంచి స్పందన కనపడడంతో ఆయన సంతోషం వ్యక్తంచేశారు.2024లోకూడా మరోమారు మన సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగావుండి మరలా ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,జలదంకి సొసైటి అధ్యక్షుడు కేతిరెడ్డి రవిరెడ్డి నేతలు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,ఎస్.వి శేషారెడ్డి,కోర్సిపాటి రామిరెడ్డి,గుర్రం జగ్గయ్యానాయుడు,రావి ప్రసాద్‌నాయుడు,సతీష్‌నాయుడు,చేరెడ్డి మస్తాన్‌రెడ్డి,బుర్రి వెంకటేశ్వర్లు,గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు,పులిం బాబుల్‌రెడ్డి,దామెర్ల దేవదాసు,పరసు మాల్యాద్రి యనమల ప్రసాద్,తహసిల్‌దార్ పద్మావతి,ఎం.పి.డి.ఒ శ్రీధర్,అన్నిశాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ కుటుంబాన్ని దూషించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి



**కావలి, జులై 8 ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో పవన్‌కళ్యాణ్ కుటుంబాన్ని అసభ్యపదజాలంతో దూషించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కావలి జనసేన నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కావలి డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ వెంకట రమణను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నేతలు సమ్మన వెంకట సుబ్బయ్య, రుషికేష్, ఆలా శ్రీనాథ్, తిరుమలశెట్టి సుధీర్, మందా శ్రీను, పిట్టు భువనేశ్వర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ మస్తాన్, గాదె నాగార్జున, గాదంశెట్టి రవి, తోకల వెంకటేశ్వర్లు, అమ్మిరిశెట్టి సుబ్బారావు, సాదు మధుసూదన్‌రావులు మాట్లాడారు. పవన్‌కళ్యాణ్, ఆయన సతీమణి అన్నాలెజనవాలపై వ్యక్తిగతంగా, అసభ్యకరంగా టిటర్‌లో పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. ఒక మహిళ పట్ల తీవ్రమైన పదజాలంతో దూషించడంతో జనసేన నాయకులు, కార్యకర్తల, వీరమహిళల మనోభావాలు దెబ్బతీసే విధంగా వున్నాయని వారు పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు బ్యాగుల పంపిణి



**జలదంకి, జులై8, ప్రభాతవార్త:** జలదంకి మండలం జమ్మలపాళెం కెరన్స్ కాటేజ్ నిర్వాహకుడు బెజవాడ సుదీర్‌కుమార్ గ్రామంలోని నాలుగు అంగన్‌వాడి కేంద్రాల చిన్నారులకు బ్యాగులను అందజేశారు. సుధీర్‌కుమార్ షష్టిపూర్తి మహోత్సవం స్దానిక కాటేజ్ ఆవరణలో శనివారం ఘనంగ జరిగాయి. ఈసంద ర్భంగ చిన్నారులకుదీవెలనలు అంద జేశారు. తన జన్మదిన వేడుకలు కాటేజ్ స్టూడెంట్సు, చిన్నారుల మద్య జరుపు కోవడం ఎంతో సంతోషంగ వుందని దాత సంతోషం వ్యక్తంచేశాడు.అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయనను శాలువాలతో సత్కరించి విషెష్‌తెలియజేశారు.అనంతరం ప్రభువైన ఏసుక్రీస్తు ప్రత్యేక ప్రార్దనలు జరిగాయి.

## ఇస్కపల్లిలో లోకేష్ క్యాంప్ శిబిరంలో రవిచంద్ర దంపతులు



**కావలి, జులై 8 ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సొంత గ్రామమైన ఇస్కపల్లిలో నారా లోకేష్‌కు ఏర్పాటు చేసిన క్యాంప్ శిబిరంలో శనివారం రవిచంద్ర దంపతులు లోకేష్‌తో కొంతసేపు ఆప్యాయతగా ముచ్చటించారు. కాలు ఫ్రాక్చర్ కావడంతో రవిచంద్ర ఇంటికే పరిమితం కావడం తెలిసిందే. సొంత గ్రామంలో నారా లోకేష్ అడుగుపెట్టడంతో రవిచంద్ర వీల్‌చైర్‌లో ఇస్కపల్లికి వచ్చారు. ఈ క్యాంప్ శిబిరంలో నారా లోకేష్ పలువురు నేతల్ని ఆప్యాయతగా పలకరించారు. ఇస్కపల్లిలో గ్రామం మొత్తం నారా లోకేష్‌ను చూసేందుకు తరలివచ్చింది. రవిచంద్ర ఈ గ్రామంలో తిష్టవేయడంతో కనీవినీ ఎరుగని రీతిలో యువగళానికి జనప్రభంజనం స్వాగతం పలికింది. ప్రస్తుత వైసిపి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు సొంత గ్రామం కూడా ఇస్కపల్లే. ఈ గ్రామంలో జనం నారా లోకేష్‌కు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, బీద రవిచంద్ర సతీమణి బీద జ్యోతి తదితరులు పాల్గొన్నారు. నారా లోకేష్‌తో రవిచంద్ర దంపతులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ కుటుంబం జోలికి వస్తే తాటతీస్తాం




**కావలి, జులై 8 ప్రభాతవార్త:** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కుటుంబం జోలికి వస్తే తాటతీస్తామని రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధిచెబుతామని జనసేన పార్టీ సీనియర్ నేత యం.వి.సిద్దు హెచ్చరికలు చేశారు. వైసిపి నేతల వ్యాఖ్యల్ని ఖండిస్తూ శనివారం కావలిలో జనసేన పార్టీ నేత సిద్దు నాయకత్వంలో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడారు. ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇచ్చింది ప్రజా సమస్యలు పరిష్కారానికి అని తెలిపారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి పవన్‌కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా విమర్శిస్తే సహించేది లేదన్నారు. చేతగాని వారు, వ్యక్తిత్వం లేని వారు వ్యక్తిగత విమర్శలు చేస్తారని, సమస్యలపై మాట్లాడని సన్నాసులే సంసారాల జోలికి వస్తారని మహాకవి శ్రీశ్రీ ఏనాడో చెప్పారని సిద్దు గుర్తు చేశారు. అదే పంథాలో నేడు వైసిపిలో కొంత మంది నేతలు కొనసాగుతున్నారని దుయ్యబట్టారు. తాము సంసారాలు, వ్యక్తిగత జీవితాలు తప్ప ప్రజా సమస్యలు గురించి మాట్లాడలేము అన్న చందంగా వైసిపి నేతల ప్రవర్తన సాగుతుందని తెలిపారు. కుటుంబానికి దూరంగా వున్న సన్నాసి వేదవులు ఈ విధంగా మాట్లాడతారన్నారు. కోట్లాది మంది అభిమానులు కలిగిన పవన్‌కళ్యాణ్ కుటుంబ సభ్యుల్ని అసభ్యపదజాలంతో దూషిస్తే జనసైనికులు చూస్తూ ఊరుకోరన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించే మెగా ఫ్యామిలీ కుటుంబం గురించి దూషణ చేస్తున్న వారిపై కక్ష సాధించుకోవాల్సిన అవసరం జనసేన పార్టీ కార్యకర్తలు, మెగా అభిమానులకు ఎంతైనా వుందన్నారు. పవన్‌కళ్యాణ్‌పై ఈ పోస్టులు ఎందుకు పెట్టాం, ఈ విధంగా మాట్లాడామని పశ్చాతాపం చెందే రోజులు దగ్గరలోనే వున్నాయని హెచ్చరికలు చేశారు. రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రవర్తన పరిపాలన తీరుతెన్నులను గమనించి బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతిస్వామి, విద్యార్థి నాయకులు విజయ్, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి చంటి, తోట సాయి, మనోజ్, రావినూతల చిన్నా, బ్రహ్మయ్య, విజయ్‌కృష్ణ, చక్రి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఎస్పీ కార్యాలయం ఎదుట జనసేన శ్రేణుల ఆందోళణ



**నెల్లూరు, జులై 8 ప్రభాతవార్త-క్రైం:** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పై దూరా భాషలాడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్దానిక నగరడిఎస్పీ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు,వీరమహిళలు ఆందోళణ నిర్వహించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు ప్రజా సమస్యలు పరిష్కరించలేని వాడు, చేతకాని వాళ్లు మాత్రమే ఇతర పార్టీల వ్యక్తిగత విషయాలు, వారి కుటంబ సభ్యుల జోలికి వస్తారన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే వాటిని పరిష్కరించటం చేతకాని వైకాపా నాయకులకు తమ అధినేత వ్యక్తిగత జీవితంపై మాట్లాడటమే పని అయిందని ఏద్దేవా చేశారు. ఇతరుల కుటుంబాలు, వారి వ్యక్తిగత విషయాలకు ఉన్న ప్రాధాన్యాత ఈ వైకాపా నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంలో చూపటం లేదని విమర్శించారు. గతంలో ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతు సమాజంలో మహిళలపై సోషల్ మీడియావేదికగా అనేక దాడులు జరుగుతున్నాయని, వీటికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని ప్రకటించటం జరిగిందని గుర్తుచేశారు. అయితే ప్రసుత్తం పద్మగారు వెంటనే తమ అధినేత కుటుంబంపై వస్తున్న అనుచిత వాఖ్యలను వ్యతిరేఖించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో మహిళలపై అడ్డు అదుపులేని పోస్టులు వెల్లువెత్తుతున్నా పోలీసులు పట్టించుకోకపోవటం విచారకమన్నారు. కుటుంబాలకు దూరంగా ఉండే దద్దమ్మలు మాత్రమే ఇటువంటి కుయుక్తులు పన్నుతారని, కోట్లమంది గుండెల్లో ఆరాధ్యుడైన తమ అదనేతను ఎవ్వరైనా ఏదైనా అంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నిత్యం ప్రజా సేవలో ఉండూ అందరికి సాయం చేసే మెగా కుటుంబం గురి ంచి తప్పుగా మాట్లాడితే సహించమన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకుల కుటిల రాజకీయాలను ప్రజలు అర్ధంచేసుకుని రానున్న ఎన్నికల్లో జనసేనను గెలిపించుకోవాలన్సి అవసరం ఉందన్నారు. అలాగే అనుచిత వాఖ్యలు చేస్తున్న వారిని తక్షనం అరెస్టుచేయ్యాలని డిమాండ్ చేశారు. ఈ మేరుకు వినతి పత్రాన్ని డిఎస్పీ శ్రీనివాసులరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కో ఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి, వీర మహిళలు లక్ష్మీ, రేణుక, నిర్మల, కస్తూరి, కృష్ణవేణి, ప్రవల్లిక, హైమావతి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్, నాయకులు ఖలీల్, ప్రసన్న, వర కుమార్, మౌనీష్, బాలాజీ, వర్షణ్, షారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**ఉలవపాడు, జూలై8, ప్రభాతవార్త:** దివంగతనేత మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. చాగొల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ లేళ్ళపల్లి లతా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైయస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన పథకాలను ఆమె గుర్తుచేశారు. రైతుభరోసా, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, 108లాంటి చారిత్రలో నిలిచిపోయే పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు సభ్యులు తన్నీరు ధర్మరాజు, కాపు నాయకులు తిప్పినేని కోటేశ్వరరావు, బండారు కొండయ్య, కారసాల శ్రీనివాసరావు, బీసీ నాయకులు కాకు గోపి, జాజుల శ్రీను, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేత రాజశేఖర్‌రెడ్డి



**కావలి, జులై 8 ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి వైసిపి నేతలకు తినిపించారు. పార్టీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ రహదారిపై వున్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు ఎమ్మెల్యే బైక్ ర్యాలీతో చేరుకున్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెయ్యి మందికి పైగా భారీ అన్నదానాన్ని ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలనా తీరుతెన్నులను కొనియాడారు. పాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హృదయాల్లో నేటికి రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఎన్నో బృహత్తర పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల్ని ఆదుకున్న మహానేత రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన పాలన స్వర్ణయుగమన్నారు. తండ్రి బాటలో తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పయనిస్తూ అర్హులందరికి సంక్షేమ పథకాలు ఫలాలు అందజేస్తూ అందరిని ఆదుకుంటున్న జననేత జగన్ అని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జంపాని రాఘవులు, జనిగర్ల మహేంద్ర యాదవ్, నాయుడు రాంప్రసాద్, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కనమర్లపూడి వెంకట నారాయణ, నాగేశ్వరమ్మ, షమా రహీంబేగం, తిరివీధి ప్రసాద్, బాలాజీ ఫైర్స్ అధినేత బొగ్గవరపు సత్యనారాయణ, డాక్టర్ మనోహర్‌బాబు, నల్లూరు వెంకట రమేష్, నల్లూరు రాము, నల్లూరు మాధవ, పట్టణంలోని పలువురు వైశ్య వ్యాపారులు, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలదంకిలో ఘనంగ వై.ఎస్ జన్మదినం



**జలదంకి, జులై8, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి 74వ జన్మదిన వేడుకలను మండలకేంద్రమైన జలదంకిలో ఘనంగ జరుపుకున్నారు.స్దానిక ఆర్.టి.సి బస్టాండ్ ఆవరణలో,పంచాయతీ కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసివున్నా రాజన్న విగ్రహాలకు మండల సచివాలయ కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిర పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈసందర్బంగ జోహార్ రాజశేఖరరెడ్డి వంటి నినాదాలతో ఆప్రాంతం మారుమ్రోగింది.కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు.ఈసందర్బంగ ఇందిరమ్మ మాట్లాడుతు రాజశేఖరరెడ్డి సుపరిపాలనలో అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో గడిపారని గుర్తుచేశారు.ఆయన తనయుడు ప్రస్తుతసి.యం వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయుడుగ రాష్ట్రాన్ని మిక్కిలిగ ముందుకు తీసుకుపోతున్నాడని శ్లాఘించారు.ఈవేడుకలలో నేతలు గండు కృష్ణారెడ్డి,వాకా శ్రీనివాసులు తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**సైదాపురం జులై 8 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన సైదాపురంలోని బస్టాండ్ ప్రాంతంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్ ఆద్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74 వ జయంతి వేడుకలు మండలనాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేకు కట్ చేసి సంబరాలు చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏందోటి శారదమ్మ,ఉపసర్పంచ్ బొలిగర్ల శివ కుమార్‌యాదవ్, సొసైటీ అద్యక్షులు శివకుమార్,రాంగోపాల్‌రెడ్డి,శ్రీనివాసులురాజు,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు ప్రజల దాహార్తిని తీర్చిన మహానేత వైయస్సార్



**కందుకూరు, జూలై8, ప్రభాతవార్త:** కందుకూరి ప్రజల దాహార్తిని తీర్చిన మహానేత వైయస్సార్ అని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.శనివారం దివంగత జననేత డాక్టర్ వైయస్సార్ 74వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని వైయస్సార్ విగ్రహానికి గజమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసిన ఆయన 120కోట్ల భారీ వ్యయంతో రామతీర్థం జలాలను కందుకూరు ప్రజలకు అందించినటువంటి దార్శనికుడు,జలదాత డాక్టర్ వైయస్సార్ అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి గుర్తుచేశారు.తన పాదయాత్రలో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచినటువంటి నాయకుడిని క్షేత్రస్థాయిలో పేద ప్రజలనుభవిస్తున్నటువంటి దుర్భర దారిద్రయాన్ని పరిశీలించి అనంతరం ఆయన తన పాలనలో మరెన్నో ఉన్నత సంస్కరణలను ప్రొదిచేసి,బడుగు,బలహీన వర్గాల గుండెల్లో గుడికట్టుకుని నేటికి పదిలంగా ఉన్నారని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు.తండ్రి వారసత్వాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా అజరామరమైనటువంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలోని 84శాతం ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసి,బడుగు,బలహీన వర్గాలకు ఆర్థిక చేయూతన ందించాన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి రాజశేఖర్‌రెడ్డి



**ముత్తుకూరు, జూలై8, ప్రభాతవార్త:** పేద,బడుగుల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అని కృష్ణపట్నం పోర్టు వైసీపీ నేత మామిడాల శ్రీనివాసులు అన్నారు.శనివారం కృష్ణపట్నం పోర్టు సర్కిల్లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అలాగే జగన్మోహన్‌రెడ్డిలో కూడా రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గ వ్యవసాయశాఖామంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అభివృద్ధి పదంల వెళ్తుంటే మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలంలోని 20పంచాయతీలు అభివృద్ధి పనులు నడుస్తున్నాయన్నారు.జగనన్న సురక్ష పథకం ద్వారా గ్రామాల్లో మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని సర్టిఫికెట్లు ఉచితంగా పంపించడం జరుగుతుందన్నారు.వాడవాడలా జయంతి వేడుకలను వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు జరుపుకోవడం సంతోషించాల్సిన విషయమన్నారు.2024ఎలక్షన్లో వైసీపీ అధికారంలోకి రావడంతోపాటు 175సీట్లు కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ ఉపాధ్యక్షురాలు అక్కయ్యగారి జయలక్ష్మీ,పెద్దపాలెం సుబ్బులు,పసుపులేటి గోవిందయ్య,మాజీ ఎంపీటీసీ ప్రసాద్‌శర్మ,కట్టా సుబ్బయ్య,చింతల రమణయ్య,భవానిశంకర్,ఆవుల సుబ్బారావు,గుడిమెట్ల వెంకటేశ్వర్లు,ధర్మవరపు కృష్ణ, భాస్కర్,తొండమనాటి పుల్లయ్య,మేకల సాయికృష్ణ,నడవడి వెంకటేశ్వర్లు,అక్కయ్యగారి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమంచర్లలో ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు, జూలై 8,ప్రభాతవార్త వసంతలక్ష్మీ చారిటబుల్ ట్రస్టు రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల లెప్రసీ కాలనీలో ఉచిత వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులు రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను ఖచ్చితంగా అందజేశారు. ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు, పండ్లకు సంబంధించిన వ్యాధులు, బీపీ, షుగర్, థైరాయిడ్, ఎముకలు, కిడ్నీ, నరాలు, మహిళలకు సంబంధించిన వ్యాధులపై నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వసంతలక్ష్మీ చారిటబుల్ ట్రస్టు సెంటర్ అధినేత వసంతలక్ష్మీ పాల్గొని మాట్లాడారు. తాము మెడికల్ క్యాంపులో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గురుగ్రం, హర్యానా, సీఎస్ ఆర్యంతో ఈ వైద్యశిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈశిబిరంలో వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొంతులు కోయడంలో జగన్‌రెడ్డిని, అనిల్‌కుమార్‌ని మించిన వారు లేరు !




**కావలి, జులై 8 ప్రభాతవార్త** గొంతలు కోయడంలో జగన్‌రెడ్డిని, అనిల్‌కుమార్ యాదవ్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే లేరని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి నియోజకవర్గంలోని అల్లూరు మండలం ఇస్కపల్లి గ్రామంలోని క్యాంప్ సైట్‌లో శనివారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర విచ్చేసిన సందర్బంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత బాబాయిని చంపింది ఒకరైతే, తన బాబాయి రాజకీయ భవిష్యత్‌ను చంపేసింది మరొకరంటూ పరోక్షంగా జగన్, అనిల్‌లపై విమర్శలు సం ధించారు. తమ పార్టీ అంతర్గత విషయాలపై మాట్లాడే ముందు మీ నాయకుడు తల్లికి, చెల్లికి ఏ మేరకు న్యాయం చేసాడో అనిల్‌కుమార్ యాదవ్ చెప్పాలన్నారు. తండ్రిని, తల్లిని, చెల్లిని దూషించిన వారికి మంత్రి పదవులు ఇచ్చి పక్కన పెట్టుకున్న వ్యక్తి జగన్ అన్నారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హద్దులు మీరి మాట్లాడుతున్న భాషే అతన్ని రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తుందన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర జనప్రభంజనంతో వైసిపి నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులకు ఓటమి భయం పట్టుకుందని బీద చెప్పారు. మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ రోజుకోక సవాల్ విసరడం ఆయన ఏ స్థితిలో వున్నారో అర్ధమవుతుందన్నారు. దమ్ముంటే తనపై పోటీకి రావాలని కనిపించిన వారినల్లా రెచ్చగొట్టడం ఏమిటన్నారు. తమ నాయకుడు నారా లోకేష్‌కు సవాల్ విసిరే సత్తా, దమ్ము ఈ అనిల్‌కుమార్ యాదవ్‌కు లేదని హెచ్చరికలు చేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి లోకేష్‌ను పోటీ చేయాలంటున్న అనిల్‌కుమార్ ముందు మీ జగన్మోహన్‌రెడ్డిని కూడా అక్కడే పోటీకి నిలపాలని బీద రవిచంద్ర డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి నెల్లూరు సిటీలో నుంచి బరిలో దిగితే అతనిపై పోటీ చేయడానికి టిడిపి కార్యకర్తలు చాలన్నా రు. శిఖరం లాంటి లోకేష్ అక్కడ అవసరం లేదన్నారు. 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నన్ను ఓడించడానికి తెలుగుదేశం నేతలు ప్రయత్నిస్తున్నారని అనిల్‌కుమార్ యాదవ్ వగలమారి ఏడుపులు ఏడుస్తున్నాడని దుయ్యబట్టారు. గతంలో పొంగూరు నారాయణను ఓడించానని ప్రగల్బాలు పలికిన అనిల్ ఇప్పుడెందుకు అదే నారాయణపై పోటీ చేసేందుకు భయపడుతున్నాడని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికలలో గెలవడానికి మాజీ మంత్రి నారాయణ కంటే ఎక్కువ ఖర్చు పెట్టగల ఆర్థిక స్థోమత అనిల్‌కుమార్‌కు వుందన్నారు. ఇప్పటికే నెల్లూరు సిటీ నియోజకవర్గ ప్రజలకు ఆయన బాగోతం అర్ధమైందన్నారు. వైసిపి నేతలు, కార్యకర్తలు మాజీ మంత్రి అనిల్‌కుమార్ చెరనుంచి తమకు విముక్తి కల్పించాలని తమ నాయకుడు నారా లోకేష్‌కు లేఖలు రూపంలో మొరపెట్టుకున్నారన్నారు. దేవుళ్ల ముందు దొంగ ప్రమాణాలతో అనిల్‌కుమార్ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. అనిల్‌కుమార్‌ను తాము బలహీనుడుగా చూడటం లేదన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపి అభ్యర్ధి కంటే పదింతలు ఎక్కువ ఖర్చు పెట్టే అనిల్‌కుమార్ బలాన్ని తాము గుర్తించామన్నారు. టిడిపి నేత అజీజ్‌కు నష్టం జరిగిందని, అన్యాయం చేశారని అనిల్‌కుమార్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. గతంలో అజీజ్ మేయర్‌గా వైసిపి నుంచి గెలిస్తే ఆ పార్టీ నేతల పోరు, వేధింపులు తాళలేక అతను టిడిపిలో చేరారన్నారు. అంతేకాకుండా ఖురాన్ పేరుతో అవమానించారన్నారు. టిడిపిలో చేరిన అజీజ్‌ను తాము ఎంతో గౌరవించామన్నారు. పార్టీ పరంగా పదవులు ఇచ్చామన్నారు. అతని మాటకు విలువు ఇచ్చి నడుచుకున్నామన్నారు. అజీజ్ ఎలా న్యాయం చేయాలో తమ పార్టీ చూసుకుం టుందన్నారు. ముందు మీ బాబాయికి ఎలా న్యాయం చేయాలో అనిల్ ఆలోచించుకోవాలని తెలిపారు. తమ పార్టీ అంతర్గత విషయాలపై మాట్లాడుతున్న ఈ అనిల్‌కుమార్ యాదవ్ జగన్ అరాచకాల నిర్వాకాలపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఏమి అర్హత వుందని జగన్ అతనికి రాజ్యసభ ఇచ్చాడని ప్రశ్నించారు. జగన్‌ను తిట్టాడని పదవి ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ప్రభాకర్‌రెడ్డిని అనిల్‌కుమార్ వైసిపిలో చేర్పించాడా అని ఆయన ఎద్దేవ చేశారు. ఎల్లసిరి గోపాలరెడ్డిని కాదని వేమిరెడ్డికి రాజ్యసభ ఇచ్చింది నీ స్వార్ధం కోసం కాదా అని రవిచంద్ర అన్నారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా వుంటే అతన్ని పక్కన పెట్టి వేమిరెడ్డిని అందలం ఎక్కించడం అందరికి తెలిసిందేనన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు ఆనం విజయకుమార్‌రెడ్డికి ఎందుకు ఇవ్వలేదని చెప్పాలన్నారు. బీద మస్తాన్‌రావు రాజ్యసభ కట్టబెట్టడంలో జగన్‌రెడ్డి ఎంతమంది గొంతులు కొశాడో సమాధానం చెప్పాలని అనిల్‌కుమార్‌కు సవాల్ విసిరారు. ఆనం రామనారాయణరెడ్డి వైసిపిలో చేరితే చారిత్రాత్మక నిర్ణయమని, టిడిపిలోకి వస్తే తప్పు అని మాట్లాడటం రెండు నాలుకల దోరణికి అద్దం పడుతుందన్నారు. జగన్ పాదయాత్ర సమయంలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి జగన్ వెంట నడిచారన్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ఆనాడు జగన్‌తో లేరన్నారు. అనిల్‌కుమార్, జగన్‌రెడ్డిల మాయమాటలు ప్రజలందరికి అర్ధమైందన్నారు. వైఎస్ విజయమ్మను పార్టీ గౌరవాధ్యక్షురాలి పదవి నుంచి జగన్ ఎందుకు తప్పించాడో చెప్పాలన్నారు. తన తల్లిని, తండ్రిని, చెల్లిని తిట్టిన వారికి మంత్రి పదవులు ఇచ్చి వారిని చెరొక పక్కన పెట్టుకొని సిగ్గులేకుండా జగన్ రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని రవిచంద్ర దుయ్యబట్టారు. సొంత బాబాయిని చంపిన జగన్, తన బాబాయిని రాజకీయంగా హత్య చేసిన అనిల్‌కుమార్‌లకు టిడిపి అంతర్గత విషయాలు గురించి మాట్లాడే అర్హత లేదని హెచ్చరికలు చేశారు.

5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్ నాయకుడు నారా లోకేష్... 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్ నాయకుడు నారా లోకేష్‌ను నమ్మేలా చేసినందుకు జగన్‌ను, అతని నీలి మీడియాను అభినందిస్తున్నామని బీద రవిచంద్ర తెలిపారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గతంలో రాజశేఖర్‌రెడ్డిని బూతులు తిట్టారన్నారు. రక్తం తాగుతున్న రాజశేఖర్‌రెడ్డి అని నరమాంస భక్షకుడు అని ఎవరినైతే అన్నావో అతని పంచనే ప్రసన్నకుమార్‌రెడ్డి చేరారని గుర్తు చేశారు. ఆ తర్వాత చంద్రబాబుని చెట్టుకు కట్టేసి కొట్టిస్తానన్న ప్రసన్నకుమార్‌రెడ్డిని ప్రజలు ఎన్నికల బ్యాలెట్‌కు కట్టేసి చావకొట్టారని రవిచంద్ర తెలిపారు. ప్రసన్నకుమార్‌రెడ్డి బాగోతం, దోపిడీ ప్రజలకు అంతా అర్ధమైందన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడే భాషకు రానున్న ఎన్నికలలో ప్రజలు ఓడించడం ఖాయమన్నారు. నారా లోకేష్ సత్తా, సమర్ధత తెలుసుకొని ఇప్పుడు మీరు చేస్తున్న ఎదురుదాడితో మరింత రాటుదేలుతున్నాడన్నారు. యువగళం పాదయాత్ర ముగిసే లోపు ప్రజలు వైసిపి ప్రభుత్వానికి, జగన్‌రెడ్డికి అంతిమ వీడ్కోలు పలకడం ఖాయమని బీద రవిచంద్ర నొక్కివక్కాణించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని రామారావు, పాశం సునీల్ తదితర నేతలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒక అద్భుతం






**బుచ్చి జులై 8 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒక అద్భుతం అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు. బుచ్చినగరపాలక పంచాయితీలోని ఇస్కపాలెం సచివాలయం-1లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జగనన్న సురక్షద్వారా 11 రకాల సర్టిఫికేట్లు స్పాట్‌లో ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఇటీవల గడగడపకు కార్యక్రమానికి వెళ్లినప్పుడు ప్రజలు ఈ సర్టిఫికేట్లు కావాలని అడగడం జరిగింది. ఈవిషయం తెలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. గతంలో ఎమ్మెల్యే ఏదో ఒక చోటుకు రావడం ప్రజల చేత చప్పట్లు కొట్టించుకొని వెళ్లేవారిని కాని జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత గడగడపకు కార్యక్రమాన్ని చేపట్టి ఎమ్మెల్యే లందరు ప్రజల ఇండ్లకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే విధంగా ఈకార్యక్రమాన్ని రూపకల్పన చేశారని ఆయన అభినిందించారు. నియోజకవర్గంలో గడగడపకు తిరిగే ప్రజల సమస్యలు తెలిశాయని అన్నారు. క్యాన్సన్ పేషింట్లు, వికలాంగులు, తల్లిదండ్రులు లేని బిడ్డలు, ఇలా అనేకమందిని చూస్తుంటే మనస్సు చలించిపోయేదని అన్నారు. అందుకే మాతండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు ద్వారా వారికి ఒక్కోక్కరికి 20 వేల రూపాయాలు వంతున ఫిక్సెడ్ డిపాజిట్లు చేయడం జరిగిందని చెప్పారు. ఆర్‌అండ్‌బి శాఖ నుండి జొన్నవాడ -బుచ్చిరోడ్డుకి 3 కోట్లా 20 లక్షలు 8.5 కిలోమీటర్లు, అలాగే నెల్లూరు-మైపాడు వయా కుడితిపాళెం రోడ్డు 9కిలోమీటర్లు 4 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు. కోటి 50 లక్షలు కోవూరు-ఉటుకూరు పల్లిపాలెంరోడ్డుకి నిధులు మంజూరు అయ్యాయి త్వరలోనే టెండర్లు పిలివడం జరుగుతుందని అన్నారు. అనంతరం డిపిఓ సుష్మితారెడ్డి మాట్లాడుతు జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో అద్బుతమైన కార్యక్రమం అని ప్రశంసించారు. ప్రజలందరికి ఈ కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికేట్లు అందుతున్నాయని చెప్పారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈకార్యక్రమం చేసిన ఒ హిస్టరీ అని అన్నారు. భారతదేశం ఇటువంటి కార్యక్రమం ఏరాష్ట్రంలో నిర్వహించి ఉండలేదని అన్నారు. అనంతరం ఇటీవల గడగడపకు కార్య క్రమంలో 10 లక్షల రూ పాయాలతో నిర్మా ణం అయిన సిమెంట్‌రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, షకిలాబేగం, కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్ష, షేక్ ఇర్షాద్, కౌన్సిలర్ శ్రీదేవి, బెళ్ళం మల్లారెడ్డి, డాక్టర్ అల్లాబక్ష, సీనియర్‌నాయకులు షేక్ అల్లాబక్ష , కలికి యానాదిరెడ్డి, కంతా అనంతమ్మ, చీర్ల ప్రసాద్‌యాదవ్, శివకుమార్‌రెడ్డి, నాయకులు ఇన్నమూరి నరసింహరావు, మోర్ల మురళీ, మోర్ల భరత్, కౌన్సిలర్ మోర్ల జయంతి, కౌన్సిలర్ అందె ప్రత్యూషా, పఠాన్ నస్రీన్, పఠాన్ మహబూభాషా, కౌన్సిరల్ రహ్మాత్, కోడూరు మదుసూద న్‌రెడ్డి, కావలి వెంకటేశ్వర్లు, పత్రిబాబు బట్టా ప్రవల్లిక, బట్టా విల్సన్, తెల్లాకుల ఆది నారాయణ, గుబ్బాసత్యం, పలువురు వైసిపినాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అల్లూరు మండలంలో పోటెత్తిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర



అల్లూరు, జులై 8 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు కావలి నియోజ కవర్గంలోని అల్లూరు మండల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శుక్రవారం రాత్రి అల్లూరు మండలం పైడే రు వద్ద నారా లోకేష్‌బాబుకు మాజీ మంత్రి సో మిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి కావలి నియో జకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కావ్య కృ ష్ణారెడ్డి, బీద రవిచంద్ర సతీమణి బీద జ్యోతి, బీద గిరిధర్‌లు పుష్పగుచ్చాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు నారా లోకేష్‌ను చూసేందుకు వేల సంఖ్యలో తరలివచ్చారు. అనంతనం యువగళం పాదయాత్ర ఆమలూరురోడ్డు, బీరంగుంట, మోపూరు, ఇందు పూరు కాలువ సెంటర్, అల్లూరుకు చేరుకుంది. శని వారం ఉదయం అల్లూరులో పాదయాత్ర ప్రారం భమైంది. ఈ యాత్రలో పాల్గొనేందుకు మం డలంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రోడ్డుకు ఇరువైపుల వున్న ప్రజలను లోకేష్‌బాబు పలకరిస్తూ ముందుకు కదిలారు. అల్లూరు పాతబస్టాండ్ సెంటర్‌లో క్రేన్‌తో గజమాలను లోకేష్ బాబుకు నాయకులు, కార్యకర్తలు వేశారు. అనం తరం అల్లూరు గ్రామదేవత పోలేరమ్మ ఆలయానికి చేరుకొని లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి అశేష జనవాహిని మధ్య పాదయాత్ర బయలుదేరింది. ఇస్కపల్లి, పాతపాలెం మీదుగా పాదయాత్ర కొనసాగింది. లోకేష్ పాదయాత్ర అల్లూ రులో విజయవంతం కావడంతో నాయకులు, కా ర్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని సంబరాలు చేసుకో వడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.





